# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం 3 మే 2025 పేజీలు 8


### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక..

# వేగవంతం చేయాలి..

### వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..




- తెలంగాణ జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పీలతో మంత్రి వీడియో సమావేశం..
- ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దని ఆదేశాలు..
- ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు కేటాయింపు..
- ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు.. 28 మండలాల్లో భూ భారతి..
- నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌లు, ఎస్పీలతో మంత్రి..

-2 లో



ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు.. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ, మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.. కమిటీ ప్రధాన కార్యదర్శి అనుమకొండ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాటం కొనసాగించి ఎస్సీ వర్గీకరణ సాధించారని కొనియాడారు.. మందకృష్ణ మాదిగకి అలాగే కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు.. ఈ విషయంలో అణగారిన వర్గాలు సంపన్న వర్గాలు అన్నీ కూడా సంతోషంగా ఉన్నారని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ, దళిత సీనియర్ నాయకులు బూదాల విజయభాస్కరరావు, కాటం దేవయ్య బూరు రవి, కలుమూరి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.. పెన్ పవర్ న్యూస్, కుత్బుల్లాపూర్ మే 2:

### ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు

# మరో బిగ్ షాక్



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాజకీయాల ను షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసు కుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ప్రభాకర్ రావు దాఖలు చేసిన పిటిషన్?ను హైకోర్టు తిరస్కరించింది. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పలువురి ఫోన్లు ట్యాపింగ్ చేశారన్న ఆరోపణలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ ప్రధాన నిందితుడు. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు కాగానే ఆయన అమెరికా పారిపోయాడు. ప్రస్తుతం అమెరికాలోనే

-4 లో



# పాఠశాలకు కేటాయించిన స్థలంపై..!

# అడ్డు పడుతున్న వాటర్ వర్క్స్..

### జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఎమ్మార్వో చొరవతో స్థలం కేటాయింపు..


- ఆకుల సతీష్ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సాధించిన స్థలం..
- 20 గుంటల స్థలాన్ని ప్రభుత్వ పాఠశాలకి కేటాయిస్తూ కలెక్టర్ గౌతమ్ ఉత్తర్వులు..
- సిఎస్ఆర్ నిధుల కింద వర్చూస్ కంపెనీ క్లాస్‌రూమ్‌ల నిర్మాణానికి సిద్ధం..
- ప్రభుత్వ పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి వాటర్ వర్క్స్ అడ్డంకులు..
- ప్రజలకు త్రాగునీరు అందించలేని అధికారులు అంటూ సతీష్ ఆగ్రహం..

-3 లో

# అందాల వేడుకలు..

# ముస్తాబవుతున్న వేదికలు

- తుది దశకు మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లు
- హైదరాబాద్‌కు చేరుకున్న మిస్‌వరల్డ్ ఛైర్‌పర్సన్
- 17న రామోజీ ఫిల్మ్‌సిటీకి సుందరీమణులు
- సాగర్, రామప్ప, యాదాద్రి, పోచంపల్లి, పిల్లలమర్రి సైతం సందర్శించేలా ప్రణాళిక




-4 లో

- తెలంగాణ జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పీలతో మంత్రి వీడియో సమావేశం..
- ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దని ఆదేశాలు..
- ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు కేటాయింపు..
- ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు.. 28 మండలాల్లో భూ భారతి..
- నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌లు, ఎస్పీలతో మంత్రి..

సచివాలయం నుండి రెవెన్యూ మంత్రి పొంగులేటి, సీఎస్.రామకృష్ణ రావు..




## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక...

# వేగవంతం చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..




వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా, డిసిపి కోటిరెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 2:** ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా ఒక్కో నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంత వరకు పూర్తయిందో అంతవరకు ఏరోజు ఆరోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని సూచించారు.. అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు.. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌లు, ఎస్పిలతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్‌లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు..




## నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు..

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు తోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, మెడికల్ కిట్‌లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనల ప్రక్రియను ముందస్తుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సి.సి.ఎల్.ఎ డైరెక్టర్ మకరంద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి, వి.పి. గౌతమ్, లా అండ్ ఆర్డర్ డిఐజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్, సైబరాబాద్ డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## అనర్హులుగా తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నా రద్దు చేస్తాం..

అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2, లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.. 5 నుంచి 20వ తేదీవరకు.. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించినట్లుగా..! ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకో మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు.

పైలట్ ప్రాజె మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని అన్నారు.. ఒకవేళ పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్‌లకు మంత్రి సూచించారు.. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62,577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు.. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టా ఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు..






- ఆకుల సతీష్ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సాధించిన స్థలం..
- 20 గుంటల స్థలాన్ని ప్రభుత్వ పాఠశాలకి కేటాయిస్తూ కలెక్టర్ గౌతమ్ ఉత్తర్వులు..
- సిఎస్ఆర్ నిధుల కింద వర్చూస్ కంపెనీ క్లాస్‌రూమ్‌ల నిర్మాణానికి సిద్ధం..
- ప్రభుత్వ పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి వాటర్ వర్క్స్ అడ్డంకులు..
- ప్రజలకు త్రాగునీరు అందించలేని అధికారులు అంటూ సతీష్ ఆగ్రహం..

# పాఠశాలకు కేటాయించిన స్థలంపై..!
# అడ్డు పడుతున్న వాటర్ వర్క్స్

## జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఎమ్మార్వో చొరవతో స్థలం కేటాయింపు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 2:** బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి..జిల్లా కలెక్టర్ కేటాయించిన 20 స్థలంపై వాటర్ వర్క్స్ అధికారులు.. పేచీ పెడుతున్నారని నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ ఆరోపించారు.. బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా 16 క్లాస్ రూముల నిర్మాణానికి ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ ముందుకు వచ్చింది.. దీంతో ప్రభుత్వ స్థలం కోసం విద్యాశాఖ అధికారులతో తాము కూడా పలుమార్లు ఫిర్యాదు చేయగా..! జిల్లా కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఎమ్మార్వో చొరవతో, సర్వే చేశారు.. గతంలో వాటర్ వర్క్స్‌కి కేటాయించిన ఎకరం స్థలం కన్నా అదనంగా ఉన్న 20 గుంటల స్థలాన్ని ప్రభుత్వ పాఠశాలకి కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.. వాటర్ వర్క్స్ అధికారులు మాత్రం 20 గుంటల స్థలం తమదే అంటూ, నూతన క్లాస్ రూమ్‌ల నిర్మాణాన్ని అడ్డుకోవడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు..



PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, MEDCHAL-MALKAJGIRI DISTRICT
PRESENT: GOWTHAM POTRU, IAS.,

Procegs., No.LC/2312/2024 — Dated: 29.03.2025.

Sub:- Land Alienation - Medchal-Malkajgiri District - Malkajgiri Division - Bachupally Village & Mandal - Sy. No.2 - Extent Ac.0-20 gts., - Land availability report called for - Submitted - Handing over of advance possession for construction of New school building in favour of District Education Officer, Medchal-Malkajgiri District - Orders issued - Reg.

Ref:- 1. The District Education Officer & Ex-Officio, DPO, SS, Medchal-Malkajgiri District Lr. No.3379/B2/2024, dt: 16.12.2024.
2. This office Lr. no. even dt: 20.12.2024 addressed to the Tahsildar, Bachupally Mandal.
3. The Tahsildar, Bachupally Mandal, Lr. No.B/1163/2024, dt: 28-02-2025.
&&&

ORDER:


Through the reference 1st cited, the District Education Officer & Ex-Officio, DPO, SS, Medchal-Malkajgiri District has informed that the Managing Director, Hyderabad Metropolitan Water Supplier and Sewerage Board has been allotted Ac.1-00 gts., of land in [illegible] of Bachupally Village for construction of various capacities of OHSRs of Nizampet, Bachupally, and Mallampet villages vide G.O.Ms.No.571 Rev (Assn.I) Dept., dt: 14.09.2012.

And stated that as per the information received from the HM, ZPHS Bachupally the (HMWS&SB) authorities have occupied about 7,000 Sq. yards i.e., more than one acre land. In this regard, the HM ZPHS Bachupally, has requested to re-allot of land for construction of school building for Primary and High School, as there are limited number of class rooms located in an old building and the existing rooms do not meet standard size requirements, indicating a need for a new building to accommodate the educational needs of the students effectively. And also informed the Virtusa Globally Based Company has come forward towards enhancing educational facilities at ZPHS Bachupally (V), as part of its Corporate Social Responsibility (CSR) initiates and the NGO has committed to construct a new school building and to establish a computer lab, Library, construction of toilets and to provide other infrastructure facilities.

In view of the above the District Education Officer & Ex-Officio, DPO, SS, Medchal-Malkajgiri District has requested to issue necessary instructions to the Tahsildar, Bachupally Mandal to conduct the re-survey in Sy.No.2/3, and allot the land to the ZPHS Bachupally and MPPS Bachupally for construction of new school building to enhance the academic standards and holistic development of the students.

Through the reference 3rd cited, the Tahsildar, Bachupally Mandal has stated that the Mandal Surveyor and Mandal Girdawar has conducted Joint inspection along with the HMWS Officials and ZPHS (H.M) and conducted re-survey of HMWS land which was already allotted to HMWS to an extent of Ac.1.00 gts., but on resurvey it was noticed that an additional Ac.0-20 gts., land was under occupation by HMWS making total extent of occupation to an extent Ac.01-20 gts.

Scanned with OKEN Scanner



GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

From:
The Tahsildar
Bachupally Mandal.

To
The General Manager
Project Division-V(HMWS & SB)

Respected Sir,

Lr.No. B/1163/2024, dt:-12.04.2025.

Sub:- Lands Alienation - Bachupally Mandal - Bachupally Mandal - Bachupally Village- Govt Land- Sy No.02- Demarcation- Land Report Availability called for- Report Submitted- Reg.

Ref:- 1] District Collector, Medchal-Malkajgiri District, Lr No.LC/2312/2024, dt:17.12.2024.
2] The District Education Officer & Ex-Officio, DPO, SS, Medchal-Malkajgiri District Lr No.3379/B2/2024, DT:16.12.2024.
3] R/o Sri Akula Satish, Quthbullapur Assembly, dt:09.12.2024.
4] Joint Report of the Mandal Surveyor and Girdawar, dt:28.02.2025.
5] This Office Lr even dt:28.02.2025.
6] Proceedings of the District Collector, Medchal-Malkajgiri District, Procegs., No.LC/2312/2024, dt:29.03.2025.

<<<>>>

I invite kind attention to the references 1st cited, wherein the District Collector, Medchal-Malkajgiri District has informed that the District Education Officer & Ex-Officio, DPO, SS, Medchal-Malkajgiri District has requested kindly to issue necessary instructions to the MRO Bachupally to conduct the re-survey in Sy No.2/3, and allot the land to the ZPHS Bachupally and MPPS Bachupally for construction of new school building an requested to submit the land availability report along with the location sketch for taking further action in this matter.


In this regard, through ref 4th the Mandal Surveyor and Girdawar has informed that conducted Joint inspection along with the HMWS Officials Band ZPHS (H.M) and conducted re-survey of HMWS land which was already allotted to HMWS to an extent of Ac1.00 gts but on resurvey it was noticed that an additional Ac0-20 gts were utilized by HMWS making total extent of Occupation to an extent Ac 01-20 gts.

Further, 4th cited it is submitted as per the location sketch prepared by the Mandal Surveyor the excess Ac 0-20 gts occupied by the HMWS is feasible for the construction of the School building.

In this regard, through ref 5th cited a letter was addressed to the District Collector Medchal-Malkajgiri District requesting to allot the land to an extent Ac 00-20 gts of Bachupally Village and Mandal for the construction of the ZPHS, Bachupally School building.

### సిఎస్ఆర్ కింద పాఠశాల గదుల నిర్మాణం..

డిస్ట్రిక్ రెవెన్యూ ఆఫీసర్ హరిప్రియ, డిస్ట్రిక్ లా ఆఫీసర్ చంద్రావతికి విషయాన్ని ప్రస్తావిస్తూ శుక్రవారం ఫిర్యాదు అందజేశారు.. వెంటనే స్పందిన జిల్లా అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి..! సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆర్డీవోకు సూచించారు.. పాఠశాల కోసం కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటి(సిఎస్ఆర్) కింద "వర్చూస్" సాఫ్ట్‌వేర్ కంపెనీ క్లాస్ రూమ్‌ల నిర్మాణానికి స్థలం హద్దులు చూపించాల్సిందిగా ఆర్టీవోను ఆదేశించారు..



Location Sketch Showing Sy no.2, Situated at Bachupally Village, Bachupally Mandal, Medchal-Malkajgiri.Dist



INDEX

| Si.no. | Description | Extent Ac - Gts |
| --- | --- | --- |
| A | ZPHS Bachupally | 0-26 |
| B | Proposed ZPHS Bachupally | 0-20 |
| C | HMWS | 1-00 |
| D | Road | 0-04 |
| TOTAL | | Ac 2-10 Gts |

Prepared By
Bachupally mandal.
Mandal Surveyor
Bachupally Mandal
Medchal-Malkajgiri (DIST.)

Attested
Tahsildar
Bachupally Mandal
Medchal District.

### ప్రజలకి నీరు అందిచ లేకపోయినా.. పాఠశాల అభివృద్ధికి అడ్డంకులు..

ఈసందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రజలకి తగినంత త్రాగునీటిని సరఫరా అందించడంలో చేతగాని వాటర్ వర్క్స్ అధికారులు, నీళ్లు సరిగా పంపిణీ చేయకుండా మినిమం బిల్లు వసూలు చేసే అధికారులు.. ట్యాంకర్ ద్వారా బిజినెస్ చేసే వాటర్ వర్క్స్ అధికారులు.. పేద పిల్లల చదువుల కోసం 16 నూతన క్లాస్ రూమ్‌లను ఓ కార్పొరేట్ సంస్థ నిర్మించడానికి ముందుకు వస్తే, వాటర్ వర్క్స్ అక్రమంగా ఆక్రమించుకున్న 20 గుంటల స్థలం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, ఒకవేళ క్లాస్ రూమ్‌ల నిర్మాణానికి ముందుకు వచ్చిన సంస్థ వెనకకు వెళ్తే వాటర్ వర్క్స్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.. పేదలు చదువుకునే ప్రభుత్వ పాఠశాల క్లాస్ రూముల నిర్మాణాన్ని ఇబ్బందులు కలిగిస్తే వాటర్ వర్క్స్ అధికారులను ఉపేక్షించమని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు మరో బిగ్ షాక్

- మొదటి పేజీ తరువాయి

ఉన్న ప్రభాకర్ రావు.. తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని.. బెయిల్ ఇస్తే కేసు విచారణకు సహకరిస్తానని తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్?పై విచారణ చేపట్టిన హైకోర్టు ఇరువర్గాల వాదనలు విన్నది. ఈ కేసులో ప్రభాకర్ కీలక నిందితుడు అని.. అతడికి ముందస్తు బెయిల్ ఇస్తే సాక్ష్యులను ప్రభావితం చేస్తాడని.. అతడి బెయిల్ ఇవ్వొద్దని పోలీసులు న్యాయస్థానాన్ని కోరారు. పోలీసుల అభ్యర్థనలతో ఏకీభవించిన హైకోర్టు.. ప్రభాకర్ బెయిల్ పిటిషన్ ను తోసిపుచ్చింది. మరోవైపు అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావును ఇండియాకు రప్పించేందుకు పోలీసులు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభాకర్ రావు పాస్ పోర్టు రద్దు చేయడంతో పాటు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇదిలా ఉంటే.. హైకోర్టు బెయిల్ తిరస్కరించడంతో ప్రభాకర్ నెక్స్ట్ ఏం చేస్తాడనే దానిపై ఉత్కంఠ నెలకొంది. అమెరికా నుంచి వచ్చి పోలీసుల విచారణకు సహకరిస్తాడా..? లేదా అమెరికాలోనే ఉంటారా..? అన్నది వేచి చూడాలి.

## కొండ దిగి వస్తున్న బంగారం ధరలు.. హైదరాబాద్‌లో గోల్డ్ రేట్లు ఇలా ఉన్నాయి



**హైదరాబాద్ పెన్ పవర్:**బంగారం చరిత్రలోనే ఆల్ టైమ్ హై లక్ష రూపాయలను దాటి కొండెక్కి కూర్చున్న ధరలు.. మెల్ల మెల్లగా దిగి వస్తున్నాయి. అంతర్జాతీయంగా టెన్షన్స్ తగ్గుతుండటం.. సెంట్రల్ బ్యాంకులు నిల్వల కోసం కొనుగోలు తగ్గించడంతో గోల్డ్ రేట్లు మళ్లీ తగ్గుతున్నాయి. దీనికి తోడు భారీగా పెరిగిన ధరలతో సామాన్యులు కొనేందుకు అంతగా ఆసక్తి చూపకపోవడం కూడా ఒక కారణం. ఇన్వెస్టర్లు, సామాన్యులు వేచి చూసే ధోరణి అవలంభిస్తుండటంతో.. పసిడి ధరలు తగ్గుతున్నాయి.

**శుక్రవారం (మే 2) హైదరాబాద్ లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి:**

24 క్యారెట్ల 10 గ్రాముల ధర స్వల్పంగా రూ.220 తగ్గటంతో హైదరాబాద్ లో తులం బంగారం విలువ రూ.95,510 వద్ద ఉంది.

22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 200 తగ్గి 87,550 వద్ద ఉంది.

బంగారంపై ప్రపంచ మార్కెట్లలో డిమాండ్ కాస్త తగ్గుతుండటమే ఇందుకు కారణం. భౌగోళికంగా ఉన్న ఉద్రిక్తతలు, టారిఫ్ వార్ ల కారణంగా ఇన్నాళ్లు బంగారం సేఫ్ బెట్ గా ఇన్వెస్టర్లు భావించారు. అయితే టారిఫ్ ల విషయంలో ట్రంప్ కాస్త తగ్గడంతో మార్కెట్లలో భయాలు తగ్గడంతో బంగారాన్ని ఎక్కువ మొత్తంలో తగ్గించారు. బ్యాంకులు కూడా ఇప్పటికే గోల్డ్ రిజర్వులు పెంచుకున్నాయి. దీంతో ఇండియాలో గోల్డ్ రేట్లు మరింతగా తగ్గుతూ వస్తున్నాయి.

# అందాల వేడుకలు.. ముస్తాబవుతున్న వేదికలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ సుందరి పోటీలకు భాగ్యనగరం సంసిద్ధమవుతోంది. ప్రతిష్ఠాత్మక పోటీలను నిర్వహించే అవకాశాన్ని చేజిక్కించుకున్న హైదరాబాద్‌లో సుమారు మూడు వారాలపాటు 120 దేశాలకు చెందిన అందాలభామలు సందడి చేయనున్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆయా వేదికల్లో చేపట్టిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఈ నెల 8లోపు పోటీల్లో పాల్గొంటున్న వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ నెల 10న గచ్చిబౌలి స్టేడియంలో పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న ఫైనల్ జరగనుంది. 120 దేశాల సుందరీమణులు రెండు బృందాలుగా వేర్వేరు కార్యక్రమాల్లో భాగస్వాములు కానున్నారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ, ఛైర్‌పర్సన్ జూలియో ఈవెలిన్ మోర్లీ శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు ఆమెకు సంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. పోటీలకు జరుగుతున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించనున్నారు.

**సాయంత్రం వేళల్లోనే అధిక కార్యక్రమాలు..**

వేసవి తీవ్రత, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాల నిర్వహణ సమయాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నట్లు రాష్ట్ర పర్యాటకశాఖ అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం 4.30 గంటల తర్వాతే అత్యధిక కార్యక్రమాలు ఉన్నాయి. ఇండోర్ కార్యక్రమాలు మాత్రం మూడు రోజులపాటు ఉదయం జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ, మిస్ వరల్డ్ లిమిటెడ్ సంయుక్తంగా వీటిని నిర్వహిస్తున్నాయి. 120 దేశాల సుందరీమణులు ఈ నెల 17న సాయంత్రం రామోజీ ఫిల్మ్ సిటీని సందర్శిస్తారు. నాగార్జునసాగర్ సమీపంలోని బుద్ధవనం ప్రాజెక్టు, రామప్ప దేవాలయం, వరంగల్ వేయి స్తంభాలగుడి, ఓరుగల్లు కోట, యాదాద్రి ఆలయం, పోచంపల్లి, పిల్లలమర్రిని సందర్శించనున్నారు. మిగిలిన కార్యక్రమాలకు హైదరాబాద్‌లోని చార్మినార్, చౌమొహల్లా ప్యాలెస్, గచ్చిబౌలి స్టేడియం, హైటెక్స్, శిల్పారామం, శిల్పకళావేదిక ఇతర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు.

**ప్రధాన కార్యక్రమాల షెడ్యూల్**

**మే 10:** తెలంగాణ జానపద, గిరిజన నృత్యాలతో అట్టహాసంగా పోటీలు ప్రారంభం

**12:** నాగార్జునసాగర్... బుద్ధవనం ప్రాజెక్టు సందర్శన

**13:** చార్మినార్ లాడ్‌బజార్‌లో హెరిటేజ్ వాక్. అదే రోజు చౌమొహల్లా ప్యాలెస్‌లో మ్యూజికల్ కాన్సర్ట్, వెల్‌కం డిన్నర్

**14:** ఒక బృందం వరంగల్ వేయిస్తంభాలగుడి, వరంగల్ కోట సందర్శన. మరో బృందం రామప్ప ఆలయ సందర్శన.

**15:** ఒక బృందం యాదాద్రి ఆలయ సందర్శన. రెండో బృందం పోచంపల్లి సందర్శన

**16:** ఒక బృందం మెడికల్ టూరిజంలో భాగంగా ఏఐజీ ఆసుపత్రి సందర్శన. మరో బృందం మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి, ఎకోటూరిజం పార్కు సందర్శన

**17:** ఉదయం ప్రపంచసుందరి పోటీదారులకు స్పోర్ట్స్ ఫైనల్ , సుందరీమణుల రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన

**18:** తెలంగాణ సచివాలయం సందర్శన, తెలంగాణ ప్రగతిపథంపై కార్యక్రమం ్ర తెలంగాణ పోలీసు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సందర్శన– తెలంగాణలో పర్యాటకుల భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యం, కార్యక్రమాల వివరణ

**20, 21: టీహబ్ సందర్శన, ఖండాలవారీగా ఎంపిక ప్రక్రియ**

**21:** ఒక బృందం ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌ను తిలకిస్తుంది. మరో బృందం శిల్పారామంలో ఆర్ట్స్, క్రాఫ్ట్స్ వర్క్‌షాపులో పాల్గొంటుంది.

**22:** మిస్‌వరల్డ్ టాలెంట్ ఫైనల్

**23:** మిస్‌వరల్డ్ హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్

**26:** హైటెక్స్ వేదికగా బ్యూటీ విత్ పర్పస్, గాలా డిన్నర్

**31:** హైటెక్స్ వేదికగా మిస్‌వరల్డ్ ఫైనల్ పోటీ

**జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, మిస్ వరల్డ్ విజేత రాజ్‌భవన్‌లో గవర్నర్, సీఎంని కలుస్తారు. రాజ్‌భవన్‌లో హై టీ.

**మిస్‌వరల్డ్ పోటీలకు పకడ్బందీ భద్రత:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మిస్‌వరల్డ్ పోటీలకు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేయాలని డీజీపీ డా.జితేందర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ.. మిస్‌వరల్డ్ పోటీలకు దాదాపు 120 దేశాల నుంచి పోటీదారులు రానున్నారని, ఇప్పటివరకు 116 దేశాల పోటీదారుల నుంచి సమాచారం వచ్చిందని, శుక్రవారం నుంచే అతిథుల రాక ఆరంభమైందని తెలిపారు. ఈ నెల 10న మిస్ వరల్డ్ ప్రారంభ కార్యక్రమం గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతుందన్నారు. మిస్‌వరల్డ్ షెడ్యూల్‌లో భాగంగా పోటీదారులు రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలను సందర్శిస్తారని, ఆయా ప్రాంతాల్లో తగిన భద్రత కల్పించాలని ఆదేశించారు. సమీక్షలో అదనపు డీజీపీలు మహేశ్ భగవత్, నాగిరెడ్డి, మిస్‌వరల్డ్ పోటీలకు పోలీస్‌శాఖ తరపున నోడల్ ఆఫీసర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్.. 4 నెలల్లో ఇన్ని వేల మందిని సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల నుంచి పీకేశారా..?




**హైదరాబాద్ పెన్ పవర్:**ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. లే-ఆఫ్స్ ఐటీ ఉద్యోగుల్లో వణుకుపుట్టిస్తున్నాయి. ఒక్క ఏప్రిల్ నెలలోనే 23 వేల 486 మంది ఉద్యోగులను ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగించాయి. అంతేకాదు.. 2025లో ఇప్పటివరకూ.. ఈ నాలుగు నెల వ్యవధిలో 112 ఐటీ కంపెనీలు 51 వేల 28 మందిని ఉద్యోగాల నుంచి తొలగించిందంటే ఐటీ ఉద్యోగుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. లే-ఆఫ్స్ చేసిన కంపెనీల్లో టెక్ దిగ్గజ కంపెనీలైన మెటా, గూగుల్, ఇంటెల్ కూడా ఉన్నాయి. మార్చి నెలాఖరు వరకూ ఈ లేఆఫ్స్ కారణంగా 27వేల మంది ఉద్యోగులు జాబ్స్ కోల్పోయారు. Layoffs.fyi వెబ్ సైట్ ఈ డేటాను బయటపెట్టింది. ఎప్పటి నుంచో ఉన్న కంపెనీలు మాత్రమే కాదు కొత్తగా స్టార్ట్ చేసిన స్టార్టప్ ఐటీ కంపెనీలు కూడా ఉద్యోగులను తొలగించాయని సదరు వెబ్ సైట్ పేర్కొంది. 2025లో ఉద్యోగులను తొలగించిన ఐటీ కంపెనీల జాబితాలో ఇంటెల్ ముందు వరుసలో ఉంది. తమ వర్క్ ఫోర్స్?లో 20 శాతం తగ్గించుకుంటామని ఇంటెల్ ప్రకటించింది. ఈ నిర్ణయం వల్ల 22 వేల మంది ఉద్యోగులపై ప్రభావం పడింది. ఇండియాలో సెకండ్ హ్యాండ్ కార్లు అమ్మే %ఖుతీం%24 కంపెనీ కూడా 200 మంది ఉద్యోగులను తొలగించింది. ఏఐ ప్లాట్ ఫామ్ GupShup%ఏప్రిల్ నాటికి 200 మంది ఉద్యోగులను తొలగించింది. ఇలా ఒకరిద్దరు కాదు.. వేలాది మందిని ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయి. "ప్రాజెక్టులు లేవు.. పనితీరు సరిగ్గా లేదు" అని పేర్కొంటూ సైలెంట్?లేఆఫ్స్ చేపడుతున్నాయి. ప్రాజెక్టులు, స్కిల్స్ లేవని చెబుతూ రిజైన్ చేయాలని బెంచ్?పై ఉన్న ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నాయి. వాళ్లతో ఎలాగోలా రిజైన్ చేయించి, ఇంటికి పంపించి వేస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ లేఆఫ్స్?మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఐటీ రంగాన్ని కుదిపేస్తున్న సైలెంట్ లేఆఫ్స్?కు ముఖ్య కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అని? నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఐటీ రంగంలో ఏఐ వినియోగం పెరిగింది. మనుషులు చేయాల్సిన పనులు మొత్తం ఏఐ టూల్స్ చేస్తున్నాయి. దీంతో కంపెనీలు తమ ప్రొడక్షన్ ?కాస్ట్?ను తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఉద్యోగులను తొలగిస్తే జీతాల భారం తగ్గుతుందని భావిస్తున్నాయి. బెంచ్?పై ఉన్న ఉద్యోగులతో బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నాయి. ఐటీ కంపెనీల్లో ఏఐ కారణంగానే చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్నారని, రానున్న రోజుల్లో ఏఐ వాడకం మరింత పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఐటీ రంగంలో నిలదొక్కుకోవాలంటే లేటెస్ట్ టెక్నాలజీని ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని, స్కిల్స్ పెంచుకోవాలని సూచిస్తున్నారు. ఏఐ, రోబోటిక్స్, మెషీన్ ?లర్నింగ్, డేటా అనలిటిక్స్ ?వంటి కోర్సులు నేర్చుకున్నోళ్లకు ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండే చాన్స్ ఉందని చెప్పారు.

# "ప్లాస్టిక్స్ ఇన్నొవేషన్‌లో కొత్త దశ"

- షంషాబాద్ సమీపంలో తెలంగాణకు రానున్న రెండో ప్రత్యేక ప్లాస్టిక్స్ పార్క్
- టీజీఐఐసీ వైస్ చైర్మన్ & ఎండి, డా. ఈ. విష్ణు వర్ధన్ రెడ్డి
- అనే థీమ్‌తో తాప్మా పాలిమర్స్ పై ఒక రోజు కాన్ఫరెన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్లాస్టిక్స్ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించే ప్రముఖ వాణిజ్య సంఘం టెలంగాణ అండ్ ఆంధ్రా ప్లాస్టిక్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (తాప్మా) శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో తన ప్రముఖ కార్యక్రమం పాలిమర్స్ కాన్ఫరెన్స్ 2025 4వ ఎడిషన్‌ను నిర్వహించింది."స్మార్ట్, సస్టైనబుల్, స్పెషలైజ్: ప్లాస్టిక్స్ ఇన్నోవేషన్‌లో కొత్త దశ" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్‌లో దేశవ్యాప్తంగా 250 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాస్మోస్ ఫిల్మ్స్ లిమిటెడ్, కోఫ్లీ ప్రింటింగ్, డిఐసి ఇండియా లిమిటెడ్, విండ్మోలర్ %ఢ% హోల్షెర్ తదితర ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయి.డా. ఈ. విష్ణు వర్ధన్ రెడ్డి, తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (%ు+××�జ%) వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ అతిథిగా ఈ కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్స్ రంగంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న బలమైన నిబద్ధతను హైలైట్ చేస్తూ, తెలంగాణ దక్షిణ భారతదేశంలో అతిపెద్ద పాలిమర్స్ హబ్‌గా నిలిచిందని పేర్కొన్నారు. షంషాబాద్ ఎయిర్‌పోర్ట్ దక్షిణ భాగంలో రెండో ప్రత్యేక ప్లాస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. "మేము స్థలాన్ని ఖరారు చేసే ప్రక్రియలో ఉన్నాం. డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా ఈ విస్తరణను పరిశ్రమతో చర్చించి చేపడుతున్నాం" అని తెలిపారు.అలాగే, ప్రతి జిల్లాలో 'మహిళాశక్తి ఇండస్ట్రియల్ హబ్స్' ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇవ్వడంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా ఆయన వివరించారు. తెలంగాణను సర్క్యులర్ ఎకానమీ (పునర్వినియోగ ఆర్థికవ్యవస్థ) కేంద్రంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు.ఆల్ ఇండియా ప్లాస్టిక్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (%ూూాూపీూా%) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ అనిల్ రెడ్డి వెన్నం భూమి ధరల పెరుగుదలపై ఆందోళనకు స్పందనగా, డా. రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ పార్కుల్లో భూమి ధరలను 50% ఆక్యుపెన్సీ వరకు ఫ్రీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. సూక్ష్మ, మధ్య, చిన్న తరహా కంపెనీలకు మద్దతుగా ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్లు మరియు ప్లగ్-అండ్-ప్లే ఫెసిలిటీలను సబ్సిడీ ధరల లో అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ఇలాంటి మూడు యూనిట్లు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.అదనంగా, తెలంగాణలో మొట్టమొదటి డ్రై పోర్ట్‌ను మానోహరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇది పీపీపీ(పబ్లిక్, ప్రయివేట్ అనుబంధం తో) మోడల్‌లో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయబడుతుంది. ఇంకా రెండు డ్రై పోర్ట్స్ ప్రణాళికలో ఉన్నాయని తెలిపారు. అనిల్ రెడ్డి వెన్నం మాట్లాడుతూ, పాలిమర్స్ పరిశ్రమ జీడీపీ వృద్ధిని ప్రతిబింబించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అది స్థిరమైన వృద్ధిని సాధించలేకపోతుందని అన్నారు. "2024%-%25లో పాలిమర్ వినియోగం 20.4 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది, ఇది గత సంవత్సరం కంటే కేవలం 4% పెరుగుదల మాత్రమే. ధరలు కోవిడ్‌కు ముందు కంటే తక్కువగా ఉన్నాయి మరియు దేశీయ ముడి పదార్థాల తయారీదారులు స్థానిక పరిశ్రమకు సరైన మద్దతు ఇవ్వడం లేదు" అని చెప్పారు.అలాగే, ప్రభుత్వాన్ని కోరుతూ, ప్రత్యేక ప్లాస్టిక్స్ రీసైక్లింగ్ పార్క్ స్థాపనతో పాటు 500 ఎకరాలు %ూూాూపీూా% అభివృద్ధికి కేటాయించాలని కోరారు. %ూూాూపీూా% అధ్యక్షుడు నరేంద్ర బాల్దావా స్వాగత ప్రసంగంలో మాట్లాడుతూ, స్థిరత్వం, పునర్వినియోగం, ఆధునిక పదార్థాలపై దృష్టి పెట్టిన ఇన్నోవేషన్ ఇప్పుడు పరిశ్రమలో కీలకం అని తెలిపారు. తెలంగాణ పారిశ్రామిక అనుకూల విధానాలను కలిగివుందని అన్నారుకాన్ఫరెన్స్ చైర్మన్ మిస్టర్ శివ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, పర్యావరణం మరియు స్థిరత్వం పరిశ్రమ మార్పుల్లో కీలక పదాలు అని అన్నారు. "తెలంగాణ అటవీ విస్తీర్ణం 24%, ఇది దేశ సగటు 21.71% కంటే ఎక్కువ ం ఇది పర్యావరణ పరంగా గొప్ప లాభం" అని అన్నారు.కాన్ఫరెన్స్‌లో మూడు టెక్నికల్ సెషన్లు మరియు ప్యానెల్ చర్చలు నిర్వహించబడ్డాయి. ఇవి పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రధాన అంశాలపై చర్చించాయి.ఇతర ముఖ్య ప్రతినిధులలో ప్రేమ్ కంకారియా (అడ్వైజర్), %ూూాూ% చక్రవర్తి (ప్యానెల్ చైర్), కమ్లేష్ గుప్తా (సెక్రటరీ, టాప్మా) మరియు రాహుల్ అగర్వాల్ (కాన్ఫరెన్స్ కో-చైర్మన్) పాల్గొన్నారు.

# గన్నవరం చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

**హైదరాబాద్ పెన్ పవర్:**నేడు అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం సందర్భంగా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రజా ప్రతినిధులు, ఇతర రాజకీయ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మధ్యాహ్నం 02:50 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న భారత ప్రధానికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు స్వాగతం పలికారు.

రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కొణిదల నాగబాబు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి, కైకలూరు నియోజకవర్గం శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు, ఉత్తర విశాఖపట్నం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, జమ్మలమడుగు నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్ ఆదినారాయణ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ అభిషేక్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికారు

# ఒంగోలు నుంచి భారీ గా తరలిన కూటమి శ్రేణులు

**హైదరాబాద్ పెన్ పవర్:**అమరావతిలో రాజధాని పునర్ నిర్మాణ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా ఒంగోలు నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఒంగోలులోని మినీ స్టేడియంలో అమరావతికి వెళుతున్న బస్సులకు ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ లు జెండా ఊపి పంపారు. వందకుపైగా బస్సుల్లో ప్రజలు ప్రధాని సభకు తరలి వెళ్లారు. బస్సుల్లో మంచినీరు, ఓఆర్ఎస్, భోజనం,పండ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాని సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలి వెళుతున్నారన్నారు. రాజధాని నిర్మాణం మనందరి కల అని దానిని సాకారం చేసుకునే అవకాశం వచ్చిందన్నారు. రాజధాని పునర్ నిర్మాణ పనులను ప్రారంభించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## ఘనంగా అమరావతి పున:ప్రారంభోత్సవం

**హైదరాబాద్ పెన్ పవర్:** అమరావతిలో రాజధాని పనుల పునఃప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయారు.సభకు లక్షలాది మంది వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. తెనాలి కళాకారులు ఐరన్ స్క్రాప్‌తో రూపొందించిన మోదీ, ఎన్టీఆర్, గౌతమ బుద్ధుని విగ్రహాలు, మేకిన్ ఇండియా లోగోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.భారీగా తరలివచ్చిన కార్యకర్తలు , నాయకులు విగ్రహాలను ఆశక్తికరంగా తిలకించారు.

## సీఎం చంద్రబాబు విజనరీతో అద్భుత నగరంగా అమరావతి

**హైదరాబాద్ పెన్ పవర్:**ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ, దక్షతతో అద్భుతమైన అమరావతి నిర్మాణం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. గతంలో రాళ్లురప్పల్లో మహానగరాన్ని చూసి హైదరాబాద్ సైబర్ సిటీని నిర్మించారని కొనియాడారు. అమరావతి నిర్మాణం పూర్తైతే భవిష్యత్తులో రాష్ట్ర విద్యార్థులు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వెళ్లరని చెప్పారు. కాగా, పవన్ ప్రసంగం అయిపోయిన తర్వాత ప్రధాని మోదీ ఆయన్ను పిలిచి చాక్లెట్ ఇచ్చారు. దీంతో వేదికపై నవ్వులు విరిశాయి.

## హిందీలో ప్రసంగించిన సీఎం

**హైదరాబాద్ పెన్ పవర్:** అమరావతి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేస్తున్న ఈ రోజు చరిత్రలో నిలిచిపోయే రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో మోదీతో భేటీ ఆహ్లాదకరంగా ఉందేదని, ఇటీవల అమరావతికి రావాలని పిలవడానికి వెళ్లినప్పుడు ఆయన గంభీరంగా ఉన్నారని తెలిపారు. దానికి కారణం పహల్గామ్ ఉగ్రదాడి అని చెప్పారు. ఉగ్రవాదంపై పోరాటానికి ప్రధాని తీసుకొనే ఏ నిర్ణయానికైనా రాష్ట్రం తరఫున అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా సీఎం హిందీలో మాట్లాడారు.

## కాజా దగ్గర భారీ ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్ పెన్ పవర్:** కాజా టోల్ ప్లాజా వద్ద భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాజధాని అమరావతి పునర్నిర్మాణ సభకు వెళ్లే వాహనాలతో టోల్ గేట్ కిక్కిరిసిపోయింది. దీంతో రాయలసీమ వైపు నుంచి వచ్చే ప్రజలు సభకు వెళ్లలేక తీవ్ర అవస్థలు పడ్డారు. టోల్ గేట్ సిబ్బంది నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో ప్రజలు ట్రాఫిక్లో ఇరుక్కుపోయారు. టోల్ గేట్ దగ్గర కనీసం తాగు నీరు కూడా లేక ప్రజలు ఇక్కట్లు పడ్డారు.

# ఈ నెల 8న హైడ్రా పిఎస్ ను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ మ 2: పెన్ పవర్:**:హైదరాబాద్ లో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోంది. ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పిఎస్ ను ప్రారంభించనున్నారు. హైదరాబాద్ లోని చెరువులు, పార్కులు కబ్జా కాకుండా వాటిని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా కమిసన్ ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. హైడ్రా వచ్చి రాగానే.. పలు ప్రాంతాల్లో పార్కులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కట్టిన అక్రమ కట్టడాలపై విరుచుకుపడింది. పలు చోట్ల అక్రమకట్టడాలను హైడ్రా కుప్పకూల్చింది.అయితే, హైడ్రాపై తొలుత పాజిటీవ్ వచ్చినా.. కొన్ని అక్రమ కట్టడాలని తెలిసినా.. ఎందుకు కూల్చడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదే క్రమంలో కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో హైడ్రా స్పీడ్ కు బ్రేకులు పడ్డాయి. ఇప్పుడు మళ్లీ హైడ్రా స్పీడ్ పెంచనుంది. హైడ్రా పిఎస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు భారీగా వచ్చే అవకాశం ఉంది. గతంలో వేరే పోలీస్ స్టేషన్లలో నమోదైన కబ్జా కేసులు కూడా హైడ్రా పోలీస్ స్టేషన్ కు బదిలీ కానున్నాయి. చెరువులు, కుంటలు, భూముల కబ్జా కేసులు ఇక నుండి హైడ్రా పోలీస్ స్టేషన్ లోనే నమోదు కానున్నాయి.

# ధర్మయుద్ధంలో అమరావతి రైతులు విజయం సాధించారు

**అమరావతి ప్రపంచస్థాయి రాజధానికి మారుతుంది : పవన్ కళ్యాణ్**

**అమరావతి మే 2: పెన్ పవర్:** ధర్మయుద్ధంలో అమరావతి రైతులు విజయం సాధించారని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి పునఃప్రారంభ సభలో పవన్ మాట్లాడుతూ.. అమరావతి రైతులు ఐదేళ్లుగా లాఠీదెబ్బలు తిని నలిగిపోయారన్నారు. రైతులు భూములు మాత్రమే ఇవ్వలేదని.. రాష్ట్రానికి భవిష్యత్తునిచ్చారని చెప్పారు."మా కన్నీళ్లు తుడిచేవారెవరని అప్పట్లో రైతులు నన్ను అడిగారు. అమరావతి.. ఐదు కోట్ల మందికి సంబంధించిన హబ్. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. దేశమే తన కుటుంబంగా మోదీ భావిస్తున్నారు. అమరావతి పునఃప్రారంభానికి విచ్చేసిన ప్రధానికి చేతులెత్తి నమస్కరిస్తున్నా. అమరావతి ప్రపంచస్థాయి రాజధానికి మారుతుంది. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని మోడీ అమరావతి పునఃనిర్మాణ సభకు వచ్చారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలో ఉండటంతో వేగంగా అభివృద్ధి జరుగుతుంది. మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వని కారణంగా గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడింది.20 ఏళ్ల ముందే భవిష్యత్‌ను ఊహించి ప్రణాళికతో ముందుకు వెళ్ల గల నేత చంద్రబాబు" అని పవన్ కళ్యాణ్ అన్నారు

# చిరు వ్యాపారులకు అమెజాన్ ఫీజుల తగ్గింపు

**హైదరాబాద్: పెన్ పవర్:** చిన్నవ్యాపారులకు ప్రయోజనం చేకూర్చేలా అమెజాన్ ఇండియా రిఫరల్ ఫీజులను భారీగా తగ్గించినట్లు సంస్థ సేల్స్ డైరెక్టర్ గౌరవ్ భట్నాగర్ తెలిపారు .తెలంగాణ నుండి 50 వేల మంది వ్యాపారులు తమ ఉత్పత్తులను అమెజాన్ ఫ్లాట్ ఫాం ద్వారా విక్రయిస్తూ ప్రయోజనాలు పొందారని వివరించారు . 300 కంటే తక్కువ ధర ఉన్న ఉత్పత్తులపై జీరో రెఫరల్ ఫీజులు వర్తింపజేస్తున్నామని తెలిపారు .

# రామగుండం లో పరిపాలన గాడి తప్పింది

- అధికార పార్టీ నేతలే అధికారులను బెదిరించడం విడ్డూరం
- మళ్ళీ జాఫర్ జమానా కానవస్తుంది
- రామగుండానికి మెడికల్ కళాశాల ఎర్పాటు చేసిన ఘనత కేసీఆర్
- మిడియా సమావేశం ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది
- రాబోవు కాలం కాంగ్రెస్ పార్టీ ప్రజలే బుద్ధి చెబుతారు.
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్.




**హైదరాబాద్ పెన్ పవర్:** రామగుండం లో పరిపాలన గాడి తప్పిందని, అధికార పార్టీ నేతలు ప్రభుత్వ అధికారులను బెదిరించడం విడ్డూరంగా ఉందని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మళ్ళీ జాఫర్ జమానా కానవస్తుందనీ రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.

గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామగుండంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ ఇక్కడి నుండి పంపించే ప్రయత్నం చేస్తున్నారని, మీడియాకు కూడా రక్షణ కరువైందని అన్నారు. ఇటివల అంతర్గం మండల తహసీల్దార్ మీద కాంగ్రెస్ నాయకుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టీ పంపించడం జరిగిందని, ఒక ప్రైవేట్ ఆసుపత్రి తనిఖీకి వచ్చిన డిఎంహెఓ అధికారిని కాంగ్రెస్ నాయకుడు బెదిరించడం సరైంది కాదన్నారు. గత 5 సంవత్సరాల కాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వైద్యులకు తాము అండగా నిలిచామని గుర్తు చేశారు. గతంలో పిల్లల వైద్యులు దాడి చేయించి ఇక్కడ నుండి వెళ్లగొట్టిన చరిత్ర ఉన్న రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే అయిన తర్వాత మెడికల్ హబ్ అంటూ, డాక్టర్లకు అండగా ఉంటానని మాట్లాడటం దయ్యాలు వేదాల వల్లించడంలా ఉందని విమర్శించారు.

**తెలంగాణ రాష్ట్ర ఎర్పాటు జరిగిన తర్వాత**

కలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి ద్వారా మెడికల్ కళాశాల ఎర్పాటు చేయుంచిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. ఈ మెడికల్ కళాశాల ద్వారా వెల మంది పెదలు నిత్యం ఉచితంగా వైద్యం పోందుతున్నరని అన్నారు. ఇప్పటికైన రామగుండం ఎమ్మెల్యే పాలనపై దృష్టి సారించాలని, అధికారులను బెదిరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో రామగుండం మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,నాయకులు, మాజీ కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, గాధం విజయ, నడిపెల్లి మురళీధర్ రావు, ముద్దసాని సంధ్యారెడ్డి రెడ్డి,నూతి తిరుపతి, పిల్లి రమేష్ జక్కుల తిరుపతి, సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ గుర్రం పద్మ, రత్నాకర్, కిరణ్ జీ, నీరటి శ్రీనివాస్,దొమ్మేటి వాసు కర్రీ ఓదేలు ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వంలోనే మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి



**కరీంనగర్: పెన్ పవర్:**ముల్లోకాలు సంచరించి లోకకళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాచార భారతి కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో దేవర్షి నారద జయంతి (జర్నలిస్ట్ దినోత్సవం) వేడుకను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారద మహర్షి విశ్వంలోని అన్ని లోకాలు సంచరించి అక్కడి మాటలు ఇక్కడా, ఇక్కడి మాటలు అక్కడ చేరవేయడమే ప్రవృత్తిగా ధర్మరక్షణ, సమాజ సంక్షేమం , లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేశారని పేర్కొన్నారు. విశ్వమంతట సమాచారాన్ని ప్రసారం చేసిన మొట్టమొదటి కమ్యూనికేటర్ , దివ్య జర్నలిస్ట్ నారద మహర్షి యేనన్నారు. నారద మహర్షిని మొట్టమొదటి పాత్రికేయుడుగా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం నారద జయంతిని ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సమాచార భారతి ఆధ్వర్యంలో నారద మహర్షి యొక్క ప్రాముఖ్యత, పాత్రికేయ రంగం యొక్క పాత్ర, జాతీయవాద అవగాహన గురించి తెలియజేయడానికి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ నిర్మాణంలో పత్రికా రంగానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్యంలో మీడియా రంగానికి నాలుగో స్తంభం అనే ఒక విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానం మీడియా రంగం , పాత్రికేయులకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పత్రికా రంగంలో పని చేసేవారు సమాజ బాధ్యత, జాతీయ భావాలు కలిగి ఉండడం అత్యంత అవసరమని చెప్పారు. వృత్తి నిబద్ధతతో, ఆత్మవిశ్వాసంతో పని చేసే పాత్రికేయుల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. వేగంగా మార్పు చెందుతున్న ప్రస్తుత మీడియా రంగంలో సామాజిక విలువలు, విశ్వాసం, నిబద్ధత తో ఉన్న పాత్రికేయులకు సమాచార వ్యవస్థలకు సంస్థలకు, దేశ హితం కోరే వార్తలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. నిరంతరం లోకసంచారం చేస్తూ ఆయా ప్రాంత విశేషాలను అందరికీ తెలుపుతూ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ఎవరి ద్వారా పరిష్కరించవచ్చు వాళ్ళ దృష్టికి తీసుకు వెళ్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపిన దేవర్షి నారదుడి లాగే సమాజ హితం కోసం నేటి పాత్రికేయులు పనిచేసి, మీడియా శక్తిని చాటి చెప్పాలన్నారు. సత్యం, కచ్చితత్వం, నిష్పాక్షికత అనేవి జర్నలిజం నీతికి మూల స్తంభాలుగా నిలుస్తాయన్నారు. ఆ దిశలో సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయ రంగాన్ని సేవా మార్గంగా ఎంచుకొని తమ రచనలు, వ్యాఖ్యానాల ద్వారా ప్రజల్లో , సమాజంలో చైతన్యం కోసం నిత్యం కృషి చేస్తున్న పాత్రికేయులు చరిత్రలో నిలిచిపోతారన్నారు. సమాజ హితం కోసం చేసే రచనలు పెరగాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో కీలకపాత్ర సమాచార రంగానిదేనిని , అలాంటి సమాచార వ్యవస్థలో పనిచేస్తున్న పాత్రికేయులందరూ గొప్ప వారన్నారు. ఇట్టి సమావేశంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య , గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్ , విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్ నాతోపాటు కరీంనగర్ జిల్లా వివిధ పత్రికల రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా యూట్యూబ్ స్టాఫ్ రిపోర్టర్లు కెమెరామెన్లు తదితరులు పాల్గొన్నారు.

# చిల్కమర్రిలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫరూక్ నగర్ మండలం చిల్కమర్రిలో రైతులు బరిగేల యాదయ్య, వెంకట్ రెడ్డిలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శిం చారు. నష్టపోయిన ప్రతి గింజకు నష్టపరిహారం. ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇస్తాం. హుటాహుటిన వడగండ్లకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే నష్టపోయిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే శంకర్ ఆదేశాలు ఇచ్చారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి ఫరూక్ నగర్ మండలంలోని అనేక గ్రామాల్లో వరి పంటలు దెబ్బతిన్నాయి. ఈ సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హుటాహుటిన శుక్రవారం ఉదయమే నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఫరూఖ్ నగర్ మండలం చిల్కమరి గ్రామంలో గత రాత్రి వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చిలకమర్రిలో రైతులు బడికెల యాదయ్య, వెంకట్ రెడ్డి, చిలకమర్రి రవీందర్ రెడ్డిలను తదితరులను కలిసి పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకు న్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయ శాఖ ఏడి రాజారత్నం, ఏఈ నిశాంత్ కుమార్ తదితరులను ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం వడగండ్ల వాన వలన రైతులు నష్టపోయి బాధపడుతున్నారని, నష్టపోయిన ప్రతి గింజకు నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు కారణంగా పంటలు నష్టపోవడం జరిగిందని ఇలాంటి సమయంలో రైతాంగాన్ని మానవత దృక్పథం కోణంలో ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్,నేతలు అగ్గనూర్ బస్వ%శీ% ,రాజేందర్ రెడ్డి,ఇబ్రహీం,శ్రీశైలం గౌడ్, రాయికల్ శ్రీనివాస్, నవీన్,అందే మోహన్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి, నర్సింమా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్



**హైదరాబాద్ పెన్ పవర్:**
రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ ఏడాది ఎండలు, వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ వరకు అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని , 12 సంబంధిత శాఖలతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ %నావ్రా%-2025 ను రూపొందించాయి. ఇందులో భాగంగా ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించారని తెలిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ -2025ను విడుదల చేశారు.మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల దృష్ట్యా చలివేంద్రాలలో త్రాగునీరుతోపాటు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్ల సరఫరా చేయాలని నిర్ణయించాం. సి ఎస్ ఆర్ కింద వివిధ కంపెనీలు వీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌తో పాటు వరంగల్, ఖమ్మం,మహబూబ్‌నగర్, నిజామాబాద్, కొత్తగూడెం, మెదక్, కరీంనగర్ పట్టణ ప్రాంతాల్లో ఫోకస్ చేయాలని ఆయన సూచించారు.

### 588 మండలాలు వడగాల్పుల ప్రభావిత ప్రాంతాలు

తెలంగాణలో 612 మండలాల్లో 588 మండలాలను వడగాలుల ప్రభావిత ప్రాంతాలుగా వర్గీకరించారు. తెలంగాణ రాష్ట్రం గతనెల 15న హీట్‌వేవ్‌ను స్టేట్ స్పెసిఫిక్ డిజాస్టర్‌గా నోటిఫై చేసినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎవరైనా వడదెబ్బ, ఎండల కారణంగా చనిపోతే.. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియోను రూ. 50 వేల నుంచి రూ.4 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ప్రజలపై వడగాలుల ప్రభావం పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల వేళ ఎండలకు సంబంధించిన సమాచారం, ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ నిర్వహణ అంశాలపై చర్యలు తీసుకోవాలని సూచంచారు. ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా 2 గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి పాటించాలని పరిశ్రమలకు సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణా కార్మికులకు అవసరమైన విశ్రాంతి, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ కోసం షెల్టర్ సౌకర్యాల విషయాలలో దృష్టిసారించాలని కార్మిక సంక్షేమ శాఖకు మంత్రి పొంగులేటి సూచించారు. బస్టాండ్లు, పర్యాటక కేంద్రాలు, మార్కెట్లు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో షెల్టర్లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలి. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ ఇ డి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలన్నారు. ముఖ్యంగా పార్కుల వద్ద పక్షులు, వీధి జంతువుల కోసం నీటి సరఫరాను సమకూర్చాలని చెప్పారు. రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి. పంచాయతీరాజ్ శాఖల తరపున ప్రజలకు క్లోరినేట్ చేసిన త్రాగునీటిని సరఫరా చేయాలని, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. సమాచార శాఖ, మత్స్య, పశుసంవర్ధక శాఖ, రక్షిత మంచినీటి సరఫరా, అటవీ, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పనిచేయాని సూచించారు.

# ఢిల్లీలో రేవంత్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు.ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాక విభాగమైన సీడబ్ల్యూసీ సమావేశంలో రేవంత్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీలో నిర్వహించే తొలి సీడబ్ల్యూసీ సమావేశం ఇది. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై జాతీయ నాయకత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి సమగ్రంగా వివరించారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్‌లో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ.. ఎప్పటి నుంచో కులగణన చేపట్టాలని దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్నారు. కుల గణననే ప్రధాన అస్త్రంగా ఆయన తన రాజకీయ కార్యకలాపాలు నడిపారు. అయితే కేంద్రం మాత్రం కులగణన పట్ల సుముఖత వ్యక్తం చేయలేదు. కానీ అనూహ్యంగా కేంద్రం తన వైఖరిని మార్చుకుంది. 2011 తర్వాత 2021లో జనగణన చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా నిర్వహించలేదు. కాబట్టి జనగణనతో పాటు కుల గణన కూడా చేపట్టాలన్న కేంద్రం నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీ దగ్గర ఉన్న ఏకైక అస్త్రం కూడా లేకుండా పోయింది. సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కుల గణనతోపాటు పహల్గామ్ ఉగ్ర దాడి, బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంపై తమ పార్టీ వైఖరిని ఈ సమావేశంలో ఖరారు చేయనున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగణన విజయవంతం కావడమే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్తున్నారు. ఇదే విషయాన్ని సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన ప్రస్తావించనున్నారు. తమని కేంద్రం సంప్రదిస్తే సలహాలు, సూచనలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.పహల్గామ్ ఉగ్ర దాడితో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతోనే ఉగ్ర దాడి జరిగిందని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఆరోపిస్తోంది. అంతేకాకుండా పాకిస్తాన్‌పై గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. పహల్గామ్ ఘటనను పక్కదోవ పట్టించడం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన డిమాండైన కుల గణనను బీజేపీ తెరపైకి తెచ్చిందని కాంగ్రెస్ పార్టీ అనుమానిస్తోంది. దేశవ్యాప్తంగా ఎక్కువగా డిమాండ్ ఉన్న బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఈ సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించనున్నారు. ఎప్పటి నుంచో బీసీ రిజర్వేషన్ల పెంపునకు అడ్డంకిగా ఉన్న 50శాతం రిజర్వేషన్ల పరిమితిని రద్దు చేసి, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. బీసీ అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలు సందర్భాల్లో చెప్పారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం ఎవరితోనైనా కలిసి పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్తోంది.

## మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

**హైదరాబాద్ పెన్ పవర్:** మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలిభూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి.నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలుఅర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలిభూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్ల నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ లో వ్యక్తి ఆత్మహత్య



**వికారాబాద్:** పెన్ పవర్:పెద్దేముల్ లోని ఇందూర్ బీమ్ సోన్ సోలార్ పవర్ ప్లాంట్ లో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుడు గోపాల్ పూర్ గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి గా గుర్తించారు. సోలార్ పవర్ ప్లాంట్ 7 సంవత్సరాలుగాటెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సి ఉంది

## నయిమ్ భార్య, అనుచరులు మా భూములను ఆక్రమించుకున్నారు

**భువనగిరిః:** పెన్ పవర్:గ్యాంగ్ స్టర్ నయిాం భార్య, అనుచరులు భువనగిరిలో 154 ఎకరాల భూమిని కబ్జా చేసినట్లు అప్పగించాలని శ్రీలక్ష్మి నరసింహ స్వామి కాలనీ వాసులు ఆరోపించారు. శుక్రవారం నాడు బాధితులు మీడియాతో మాట్లాడారు. 1993లోనే లేఔట్ లో బాధితులు ప్లాట్లు కొనుగోలు చేసారు. 400 మంది బాధితులు 500 ప్లాట్లు కొనుగోలు చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా ప్లాట్లు కొనుగోలు చేశారు. 2006లో నయిామ్ భార్య షేక్ హసీనా బేగం ఆమె అనుచరులు కలిసి ఏజీపీఏ లు చేసుకున్నారు. తప్పుడు పత్రాలతో నయిామ్ భార్య హసీనా బేగం ఏజీపీఏ లు చేసుకున్నారు.. అప్పటినుండి తమ ప్లాట్ లోకి వెళ్లకుండా నయిాం అనుచరులు బెదిరింపులకు దిగారు. నయిాం చనిపోయిన తర్వాత సిట్ ఏర్పాటు చేసి బాధితులందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు మాకు ఎలాంటి న్యాయం జరగలేదు. నయిామ్ ఆస్తులను ప్రొబిటేడ్ లిస్టులో పెట్టారు. భువనగిరిలోని మా ప్లాట్లకు సంబంధించిన సర్వే నెంబర్ లను మళ్ళీ ప్రొబిటేడ్ లిస్టులో నుంచి తొలగించి విక్రయాలు జరుపుతున్నారు. సిట్ విచారణ పూర్తయ్యే వరకు ఆ సర్వే నెంబర్లను ప్రొబిటేడ్ లిస్టులో పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కేసులో పోలీసులు ఇంకా చార్ సీట్ కూడా వేయలేదు పోలీసులు చార్ సీట్ వేస్తే కోర్టు విచారణ జరిపి మాకు న్యాయం చేస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం 500 మంది పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నాం. నయిామ్ చనిపోయినా అతని అనుచరుల అరాచకాలు ఇంకా కొనసాగుతున్నాని ఆర్పోంచారు.

## సిటీ పోలీస్ యాక్ట్ అమలు:



**జగిత్యాల:** పెన్ పవర్: జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల మే 1వ తేది నుండి 31 వరకు, పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అన్నారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి. సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం పోరాడాలి



**హైదరాబాద్, మే 2:** పెన్ పవర్:కృష్ణా నదీజలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా కోసం పోరాడాలని, సమీక్ష కాదు .. సాగదీత కోసమే పాలమూరులో నీటిపారుదల శాఖా మంత్రి పర్యటిస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు త్వరగా పూర్తి చేయాలని మేం 90 శాతం పనులు పూర్తి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం తట్టెడు మన్ను కూడా ఎత్తలేదన్నారు. క్రిష్ణా నదిలో తెలంగాణ నదీజలాలకు సంబంధించి న్యాయమైన వాటాకు పట్టుబట్టాలని, ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి 90 శాతం పైగా పనులు పూర్తయినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకుని .. వీలైనంత తొందరగా పనులు పూర్తి చేయాలి. కానీ రెండేండ్ల గడువు పెట్టడం అభ్యంతరకరం. ఏడాదిన్నరగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో తట్టెడు మన్ను ఎత్తని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి దేనికి నిదర్శనం. పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి పనులను చేపట్టకపోవడం మాతృద్రోహం కాదా ? ఉద్దండపూర్ లో కొద్దిగా మినహా మిగిలిన నాలుగు పంప్ హౌస్ లు, రిజర్వాయర్లు, సబ్ స్టేషన్ లు , టన్నెళ్లు, సర్జ్ పూల్స్ బీఆర్ఎస్ హయాంలోనే పూర్తి చేశాం.నార్లాపూర్ లో వెట్ రన్ పూర్తి చేశాం .. మిగిలినవి డ్రై రన్ కూడా పూర్తి చేశాం. ప్యాకేజీ 3 లో 8 కిలోమీటర్ల కాలువ మాత్రమే మిగిలిపోయింది .. దాని కాంట్రాక్టు ఆన్ లైన్ లో ఆంధ్రా ప్రాంతానికి చెందిన టీడీపీ ప్రముఖ నాయకుడు ఉన్నాడు .. ఆయన కుమారుడు అక్కడ ఎమ్మెల్యే. దానిని చేయకపోవడానికి అక్కడి ప్రముఖుల ఒత్తిడి ఏమైనా ఉందేమో మాకు తెలియదు. ప్రాజెక్టు కోసం 27 వేల ఎకరాలకు గాను 100 ఎకరాలు మినహా మిగిలిన భూసేకరణ చేశాం. కేవలం పాలమూరు ఫలితాలు త్వరగా అందకూడదనే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ మీద సమగ్ర సమీక్ష చేయకుండా ఉద్దేశపూర్వకంగా పక్కన పెడుతున్నారు. 12.30 లక్షల ఎకరాలకు ఈ పథకం కింద సాగునీరు నల్లగొండ, పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు అందుతుంది. నల్లగొండకు డిండి లిఫ్ట్ ద్వారా దీని నుండి సాగునీరు అందుతుంది. ఏదుల నుండి నీళ్లివ్వడం ఖర్చుతో కూడుకున్నది అని కేసీఆర్ గారి దృష్టికి తీసుకెళ్లాం .. దానికి బదులు తక్కువ ఖర్చుతో వట్టెం రిజర్వాయర్ నుండి అఫ్ టెక్ ద్వారా గ్రావిటీ కింద నీళ్లు తీసుకెళ్లవచ్చని ప్రభుత్వానికి సూచించాం. దీనికి రూ.80 నుండి రూ.100 కోట్లు మాత్రమే ఖర్చు అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదుల నుండే నీళ్లు తీసుకెళ్లాలని రూ.1800 కోట్ల ఖర్చుకు సిద్ధం అవుతుంది. దీనిలో రూ.1300 కోట్లు టెండర్లు కూడా పూర్తి చేశారు. రూ.80 కోట్లతో అయ్యే పనులను రూ.1800 కోట్లు ఎందుకు ఖర్చు చేస్తున్నారు. నిపుణుల కమిటీని వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. పాలమూరు పనులు పక్కన పెట్టి డిండి పనులను ఎందుకు హడావిడిగా చేపడుతున్నారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే దానిని నీటి పారుదల శాఖా మంత్రి ఎందుకు సమీక్షించడం లేదు ? పాలమూరు రంగారెడ్డిలో నారాయణ పేట, కొడంగల్ కు గ్రావిటీతో సాగునీళ్లు ఇచ్చే టెండర్లు రద్దు చేసి కొడంగల్ ఎత్తిపోతల ఎందుకు చేపట్టారు. నదీజలాల పునంపంపిణీపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను ఈ నెల 7న ఫైనల్ చేసేందుకు కేంద్రం రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ ఉత్తర్వులపై మేము అభ్యంతరం తెలిపాం .. ఈ నీటి వాటాలో తెలంగాణ వాటాను యధాతథంగా తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకుంటే తెలంగాణకు గొడ్డలి పెట్టు. దీనిమూలంగా ఆల్మట్టి ఎత్తు పెంచి 160 టీఎంసీలు నిలుపుకునేందుకు అవకాశం ఉంటుంది. దీంతో తెలంగాణకు నీళ్లు రావడం గగనంగా మారుతుంది ఆల్మట్టిలో 10 టీఎంసీల నీళ్లు వదులు కోవడానికి కింది రాష్ట్రాలకు అవకాశం ఇచ్చింది .. అయితే ఆల్మట్టిలో అలా పెట్టుకోవడానికి ప్రాజెక్టు డిజైన్ సరిపోదు. అప్పుడు జూరాల వట్టిపోవడం ఖాయం. ఈ నెల 7న జరిగే సమావేశంలో తెలంగాణ ప్రయోజనాల కోసం పట్టుబట్టాలి. శ్రీశైలం బ్యాక్ వాటర్ లో అట్టడుగు నుండి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పక్కన పెట్టి జూరాల నుండి కొడంగల్ ఎత్తిపోతల చేపట్టారు. కక్ష కట్టి పాలమూరు రంగారెడ్డి మీద కేసులు వేసి అడ్డుకున్నారు. ఈ ప్రాజెక్టు మీద రూ.32 వేల కోట్లు ఇప్పటికే ఖర్చు చేయడం జరిగింది పాలమూరు రంగారెడ్డిలో 90 శాతం పనులు పూర్తయ్యాయి అని ఒప్పుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్ఫూర్తికి ధన్యవాదాలు. మరి మిగిలిన పనులను వెంటనే పూర్తిచేసి ప్రజలకు ఫలితాలు అందించాలని డిమాండ్జ నార్లపూర్, ఏదుల, వట్టెం రిజర్వాయర్లలో నీళ్లు నింపేందుకు అనువుగా పనులు చేపట్టాలి. సాగునీళ్లు ఇవ్వక, పండిన పంటలు కొనక రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. రైతుభరోసా ఇవ్వకుండా రైతులను వేధిస్తున్నారు. రుణమాఫీ సగం కూడా కాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే నే చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన బోనస్ ఎంత ? కొన్న ధాన్యం ఎంత ? ఏమీ ఇవ్వకుండానే రూ.లక్ష 70 వేల కోట్ల అప్పులు చేశారు .. ఇప్పుడు అప్పుల గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో దారుణంగా విఫలమైంది. మూసీ, హైడ్రాతో రాబడుల్ని ధ్వంసం చేశారు .. కాంగ్రెస్ వైఫల్యాలకు ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారంటూ' మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు.

# అందాల పోటీలో అపశ్రుతి

**హైదరాబాద్,మే 2 పెన్ పవర్:** ప్రపంచ సుందరి పోటీల కోసం హైదరాబాద్లో ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే, ఈ ఏర్పాట్లలో అపశ్రుతి చోటుచేసుకుంది. కరెంట్ షాక్ కారణంగా ఒక యువకుడు దుర్మరణం పాలయ్యాడు. మే 7వ తేదీ నుంచి 28వ తేదీ వరకు హైదరాబాద్ నగరంలో ప్రపంచ సుందరి పోటీలు జరుగనున్నాయి. ఇందు కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రారంభ వేడుకలను గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గచ్చిబౌలి పరిసర ప్రాంతాల్లో అలంకరణ, సుందరీకరణ పనులు చేస్తున్నారు. గచ్చిబౌలి ఫ్లై ఓవర్ వద్ద ఎలక్ట్రిక్ పనులు చేస్తుండగా ఓ యువకుడు విద్యుత్ షాక్ గురయ్యాడు. అక్కడికక్కే మృతి చెందాడు. భారతదేశంలో 28 ఏళ్ల తర్వాత మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్నాయి. ఈ వేడుకకు హైదరాబాద్ వేదికైంది. ప్రపంచ సుందరి పోటీల్లో 120 దేశాలకు చెందిన యువతులు పోటీపడుతున్నారు. మే 7న ప్రారంభ వేడుకలను గచ్చిబౌలి స్టేడియంలో, మే 31న హైటెక్స్ వేదికగా గ్రాండ్ ఫినాలే వేడుకలు నిర్వహిస్తారు. విజేతలు జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు.మిస్ వరల్డ్ పోటీల కోసం ప్రపంచ నలుమూలల నుంచి అతిథులు హైదరాబాద్కు విచ్చేస్తున్నారు. పార్టిసిపెంట్స్కు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ వేడుకలకు ప్రముఖ బాలీవుడ్ స్టార్స్, క్రీడాకారులు, వ్యాపారవేత్తలు హాజరవుతారు. విమానాశ్రయంతో పాటు హోటళ్లు, ఈవెంట్ జరిగే ప్రాంతాల్లో పోలీసు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.1951లో యునైటెడ్ కింగ్డమ్లో ఎరిక్ మోర్లీ.. ఈ మిస్ వరల్డ్ పోటీలను ప్రారంభించారు. అప్పటి నుంచి 74 ఏళ్లుగా ఈ ఐకానిక్ పోటీలు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో ఏటా జరుగుతున్నాయి. ఫెస్టివల్ బికినీ కాంటెస్ట్ అని పిలిచే ఈ కార్యక్రమానికి బ్రిటిష్ ప్రెస్ ప్రచార బాధ్యతలు నిర్వహిస్తోంది. ఇక 1951లో మొదటిసారి మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించినపుడు స్వీడన్కు చెందిన కెర్స్టిన్ కికీ హకాన్సన్ ఫస్ట్ మిస్ వరల్డ్గా నిలిచింది.